Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

అంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE
PART IV-A EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 5 ] AMARAVATI, WEDNESDAY, 16th MARCH, 2022.

# ANDHRA PRADESH BILLS
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 16th March, 2022.

## L. A. Bill No. 5 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of the Republic of India as follows, -

Short title and commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2022.

(2) It shall be come into force from 12th January, 2022.

Amendment of Section 2.

Act No.3 of 2016.

**2.** In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (hereinafter referred to as the Principal Act) in Section 2, -

(1) For clause (3-A), the following shall be substituted, namely, -

"(3-A) "Brownfield University" means a university established under this Act by converting an existing College(s) that is, -

(i) located in a geographically contiguous area in an extent of land not less than 50 acres; and

(ii) engaged in teaching and research at Under Graduate and Post Graduate or Higher Levels in the state of Andhra Pradesh; and

(iii) possessing NAAC Accreditation of 3.2 and above for latest two (2) cycles and/or NBA Accreditation of latest two (2) cycles; and

(iv) willing to invest in the existing college a minimum of Rs. 250 crores furthermore in the course of three (3) years from the date of notification; and

(v) possessing tie up with at least one of the top 100 Universities in the Global Rankings for joint certification of degrees as pre-requisite; and

(vi) willing to allot students in Government Quota, as provided for under the Act:

Provided that College(s) shall submit a proposal duly satisfying the above requisite conditions to be converted into Brownfield University:

Provided further that the Government shall at its sole discretion examine each proposal and give permission for such proposals which fulfil all the requirements under this Act and in accordance with the rules therein."

(2) for the Clause (12-A), the following shall be substituted, namely,-

"(12-A) "Government Quota Seats" means the seats to be filled under Government Quota in accordance with the provisions of the Act;"

(3) For clause (13), the following shall be substituted namely, -

"(13) "Greenfield University" means a university established under this Act afresh for the first time from scratch without any consideration to any existing educational institution(s) or anything related to such institution(s) and that is,-

(i) located in a geographically contiguous area in an extent of land not less than 50 acres; and

(ii) willing to invest a minimum of Rs. 250 Crores for establishing a

university and furthermore in the course of three years; and

(iii) willing to allot students in Government Quota, as provided for under the Act:

Provided that the Sponsoring Body intending to establish the University shall submit a proposal duly satisfying the above requisite conditions to be established as Greenfield University:

Provided further that the Government shall at its sole discretion examine each proposal and give permission for such proposals which fulfil all the requirements under this Act and in accordance with the rules therein;"

3. In the Principal Act, in sub-section (1) of the Section 33 A, the following proviso shall be inserted, namely: Amendment of Section 33-A.

"Provided that on conversion of an existing Institution to a Brownfield University, admission of students into the existing approved intake shall be regulated by the rules of admission and seat sharing as applicable to a College as defined u/s 2(4-A) in the Principal Act amended from time to time;

Provided further that the rules of admission to such Brownfield University in respect of any further additional intake, additional courses, new courses approved subsequent to conversion shall be as applicable to a Greenfield University."

4. Wherever in the Act, for the words "Green Field", the word "Greenfield" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is committed to provide quality education and to ensure that it is accessible to meritorious students belonging to socially and economically backward sections. In this regard, it has been envisioned that the local students must get opportunities to study in Private Universities established in the state. These institutions have a rich and vast experience in creating a strong learning ecosystem that prepares the students for both the industry and higher learning opportunities. In pursuance of this objective, it has been decided that there is a need to provide seats in every course of study as Government Quota for admission in Private Universities.

In line with the provision of the National Education Policy, 2020 that directs colleges to strive towards becoming autonomous and eventually transform into universities, the Government of Andhra Pradesh seeks the establishment of Brownfield Private Universities in the state. It will allow well-performing colleges in the state that have established a reputation for offering world-class education and have consistently obtained higher NAAC or NBA to transform into Brownfield Private University.

In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (Act No.3 of 2016) read with the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2021 (Act No.20 of 2021), the following amendment has been made to provide Government Quota Seats in Private Universities:

*"Section 33-A(1)- The Government shall earmark Government quota of fifty percentage (50%) seats with regard to Medical and Dental Courses and minimum thirty-five percentage (35%) of seats in every other course of study to be filled in accordance with the rules prescribed under the Act;"*

The existing, well performing/ self-financed institutions operating under a society / trust usually come forward to establish a Brownfield Private University. Already, the existing self-financed institutions offer certain percentage, for example 70% in case of Engineering Colleges, 75% for B.Ed., 80% for Law and Physical Education etc, of the sanctioned intake as Convener Quota seats.

As per the existing provisions of the Act 3 of 2016 and as amended in Act 20 of 2021, by converting the existing college(s)/institution(s) into a Brownfield University, 50% or minimum 35% of seats, as the case may be, only will be reserved as Government Quota, As such, the

seats available under Government Quota will be reduced considerably affecting the prospects of the meritorious students of the state as the existing Convener Quota seats in the institutions are not protected to be covered under Government Quota at present. In order to protect the interests of the meritorious students of the State, there is a need to further amend the Act No.3 of 2016 to provide for protection of existing opportunities for all the students.

Further, the proposed amendments also intend to expand the definition of a Greenfield University with the requisites prescribed for its establishment under the Act.

In order to achieve the aforesaid objects, the Government has decided to make suitable amendments to the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016 (Act No.3 of 2016) and the date of commencement for the amended act shall be 12th January, 2022 since the first Brownfield University of the State came into existence on the said date.

This Bill seeks to give effect to the above decisions.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2022 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. AUDIMULAPU SURESH,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, మార్చి నెల, 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2022లోని 5వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2022, జనవరి 12 నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2016లోని 3వ చట్టము.

(1) ఖండము (3-ఏ)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(3-ఏ) "బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము" అనగా ప్రస్తుత కళాశాల(లు) అంటే,-

(i) 50 ఎకరాల కంటె తక్కువకాని భూమి విస్తీర్ణంలోని భౌగోళికంగా వ్యాపించియున్న ప్రదేశములో ఉన్నట్టి; మరియు

(ii) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా ఉన్నత స్థాయిలలో బోధన మరియు పరిశోధనలో నిమగ్నమైయున్నట్టి; మరియు

(iii) తాజాగా రెండు (2) ఆవృత్తులకు 3.2 మరియు అంతకు పైబడి యన్ఎఎసి గుర్తింపును మరియు/లేదా తాజాగా రెండు (2) ఆవృత్తులకు యన్‌బిఎ గుర్తింపును కలిగి ఉన్నట్టి; మరియు

(iv) అధిసూచన తేదీ నుండి మూడు (3) సంవత్సరముల కాలక్రమంలో కనీసం రూ.250 కోట్లు అంతకుమించి ప్రస్తుతమున్న కళాశాలలో మదుపు చేయుటకు సంసిద్ధంగా ఉన్నట్టి; మరియు

(v) పూర్వాపేక్షితగా డిగ్రీల సమిష్టి ధృవీకరణ కొరకు ప్రపంచస్థాయి శ్రేణీకరణలలో అగ్రస్థానములో ఉన్న 100 విశ్వవిద్యాలయాలలో కనీసం ఒక దానితో అనుసంధానాన్ని కలిగివున్నట్టి; మరియు

(vi) ఈ చట్టం క్రింద నిబంధించినట్లుగా ప్రభుత్వ కోటాలో విద్యార్థులను కేటాయించుటకు సంసిద్ధంగా ఉన్నట్టి-

కళాశాలలను మార్పిడి చేయుట ద్వారా ఈ చట్టం క్రింద స్థాపించబడిన ఒక విశ్వవిద్యాలయము అని అర్థము.

అయితే, బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయముగా మార్పిడి చేయబడుటకు ఆవశ్యకమైన పై షరతులను సక్రమంగా నెరవేర్చుతూ ఒక ప్రతిపాదనను కళాశాల(లు) దాఖలు చేయవలెను:

అంతేకాకుండా, ప్రభుత్వము ప్రతి ఒక ప్రతిపాదనను తన ఏకైక వివేచనతో పరిశీలించవలెను మరియు ఈ చట్టం క్రింద మరియు అందులోని నియమముల ప్రకారం ఆవశ్యకతలన్నింటినీ నెరవేర్చునట్టి ప్రతిపాదనలకు అనుమతినీయవలెను."

(2) ఖండము (12-ఏ)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(12-ఏ) "ప్రభుత్వ కోటా సీట్లు" అనగా ఈ చట్టములోని నిబంధనలకు అనుగుణముగా ప్రభుత్వ కోటా క్రింద భర్తీ చేయవలసిన సీట్లు అని అర్థము;"

(3) ఖండము (13)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(13) "గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము" అనగా ఏదేని ప్రస్తుతమున్న విద్యాసంస్థ(లు) లేదా అట్టి విద్యాసంస్థ(ల)కు చెందిన ఏదైనా అంటే,-

(i) 50 ఎకరాల కంటె తక్కువకాని భూమి విస్తీర్ణంలోని భౌగోళికముగా వ్యాపించియున్న ప్రదేశములో ఉన్నట్టి; మరియు

(ii) మూడు సంవత్సరముల కాలక్రమంలో కనీసం రూ.250 కోట్లు మరియు అంతకు మించి విశ్వవిద్యాలయమును స్థాపించుటకై మదుపు చేయుటకు సంసిద్ధముగా ఉన్నట్టి; మరియు

(iii) ఈ చట్టము క్రింద నిబంధించినట్లుగా ప్రభుత్వ కోటాలో విద్యార్థులను కేటాయించుటకు సంసిద్ధముగా ఉన్నట్టి -

దేనినైనా, ఏదేని ప్రతిఫలం లేకుండా ప్రారంభం నుండి మొదటిసారి సరికొత్తగా ఈ చట్టము క్రింద ఏర్పాటు చేయబడిన విశ్వవిద్యాలయము అని అర్థము.

అయితే, విశ్వవిద్యాలయము స్థాపించుటకు అభిలషించే ప్రాయోజిత సంస్థ, గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయముగా స్థాపించబడుటకు ఆవశ్యకమైన పై షరతులను సక్రమంగా నెరవేర్చుతూ ఒక ప్రతిపాదనను దాఖలు చేయవలెను:

అంతేకాకుండా, ప్రభుత్వము ప్రతి ఒక ప్రతిపాదనను తన ఏకైక వివేచనతో పరిశీలించవలెను మరియు ఈ చట్టం క్రింద మరియు అందులోని నియమముల ప్రకారం ఆవశ్యకతలన్నింటినీ నెరవేర్చునట్టి ప్రతిపాదనలకు అనుమతినీయవలెను;"

3. ప్రధాన చట్టములోని 33-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఈ క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా: 33-ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

"అయితే, ప్రస్తుతమున్న సంస్థను బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయముగా మార్పిడి చేసిన మీదట ప్రస్తుతమున్న ఆమోదిత అంతర్గ్రహణలోకి విద్యార్థుల ప్రవేశాన్ని, ప్రవేశ నియమముల ద్వారా నియంత్రించవలెను మరియు ఆయా సమయములలో సవరించబడిన ప్రధాన చట్టములోని 2 (4-ఏ) పరిచ్ఛేదము క్రింద నిర్వచించినట్లుగా కళాశాలకు వర్తించదగిన సీట్ల పంపకం చేయవలెను;

అంతేకాకుండా, మార్పిడికి దరిమిలా ఆమోదించిన ఏవేని తదుపరి అదనపు అంతర్గ్రహణ అదనపు కోర్సులు, క్రొత్త కోర్సులకు సంబంధించి అట్టి బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయ ప్రవేశ నియమాలు గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయమునకు వర్తించదగునటువంటివి గానే ఉండవలెను."

4. ఈ చట్టములో "గ్రీన్ ఫీల్డ్" అను పదములు ఎక్కడ వచ్చిననూ వాటికి బదులుగా "గ్రీన్‌ఫీల్డ్" అను పదమును ఉంచవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సామాజికంగా మరియు ఆర్థికముగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రవేశం కల్పించడానికి మరియు నాణ్యమైన విద్యను అందించడానికి నిబద్ధత కలిగివున్నది. దీనికి సంబంధించి రాష్ట్రంలో స్థాపించబడిన ప్రైవేటు విశ్వవిద్యాలయములలో అభ్యసించడానికి స్థానిక విద్యార్థులు తప్పక అవకాశములను పొందుతారని ఆశించడమైనది. ఈ సంస్థలు బలమైన అభ్యసన జీవావరణ వ్యవస్థను సృజించడంలో మరియు ఉత్తమ మరియు విస్తృత అనుభవమును కలిగివుండి పరిశ్రమ మరియు ఉన్నత అభ్యసన అవకాశాలు రెండింటి కోసం ఇది విద్యార్థులను సన్నద్ధంచేస్తుంది. ఈ లక్ష్యాన్ని అనుసరించి, ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ప్రవేశము కొరకు ప్రభుత్వ కోటాగా ప్రతి అధ్యయన కోర్సులో సీట్లను సమకూర్చవలసిన అవసరమువున్నదని నిర్ణయించడమైనది.

జాతీయ విద్యా విధానము, 2020 యొక్క నిబంధన ప్రకారము, కళాశాలలు స్వయంపాలక దిశగా గట్టిగా ప్రయత్నిస్తూ అంతిమంగా విశ్వవిద్యాలయములుగా రూపాంతరం చెందుటకు ప్రయత్నించవలెనని ఆదేశించుచున్నందున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రములో బ్రౌన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల స్థాపనను కోరుకుంటున్నది. ఇది, ప్రపంచస్థాయి విద్యను గరిపే కీర్తిని పొంది మరియు బ్రౌన్‌ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముగా రూపాంతరం చెంది స్థిరంగా ఉన్నత యన్ఎఎసి లేదా యన్‌బిఎలను పొంది రాష్ట్రములో ఉత్తమ పనితీరు కళాశాలలకు వీలుకల్పిస్తుంది.

ప్రైవేటు విశ్వవిద్యాలయములలో ప్రభుత్వ కోటా సీట్లను ఏర్పాటు చేయుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2021 (2021లోని 20వ చట్టము)తో కలిపి ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లోని 3వ చట్టము)లో ఈ క్రింది సవరణను చేయడమైనది:

"33-ఏ (1)వ పరిచ్ఛేదము - ఈ చట్టము క్రింద విహితపరచబడిన నియమములను అనుసరించి భర్తీ చేయబడు వైద్య మరియు దంతవైద్య కోర్సుల విషయంలో యాభై శాతం (50%) సీట్లు మరియు ప్రతి ఇతర అధ్యయన కోర్సులో కనీసము ముప్పది ఐదు శాతం (35%) సీట్లను ప్రభుత్వ కోటాగా ప్రభుత్వము కేటాయించును;"

ఒక సొసైటీ/ట్రస్టు క్రింద ప్రస్తుతం నిర్వహించబడుచూ మంచి పనితీరు కలిగియుండి స్వయం ఆర్థిక సహాయంగల సంస్థలు సాధారణంగా బ్రౌన్‌ఫీల్డు విశ్వవిద్యాలయమును స్థాపించుటకు ముందుకు వస్తాయి. ఇప్పటికే ప్రస్తుతమున్న స్వయం ఆర్థిక సహాయం గల సంస్థలు కొంత శాతాన్ని ఉదాహరణకు కన్వీనరు కోటా సీట్లుగా మంజూరైన అంతర్గ్రహణ సీట్లలో నుండి ఇంజనీరింగు కళాశాలలకు 70 శాతం, బి.ఇ.డి.కు 75 శాతం, న్యాయ మరియు వ్యాయామ విద్య మొదలగు వాటికి 80 శాతం సీట్లను ఇస్తున్నాయి.

2016లోని 3వ చట్టములో ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం మరియు 2021లోని 20వ చట్టములో సవరించినట్లుగా, ప్రస్తుతమున్న కళాశాల(లు)/సంస్థ(లు)ను బ్రౌన్‌ఫీల్డు విశ్వవిద్యాలయముగా మార్చుట ద్వారా 50 శాతం లేక సందర్భాన్నిబట్టి కనీసం 35 శాతం సీట్లను మాత్రమే ప్రభుత్వ కోటాగా రిజర్వు చేయడమవుతుంది. ఆ ప్రకారంగా, ప్రభుత్వ కోటా క్రింద లభ్యంగా ఉన్న సీట్లను గణనీయంగా తగ్గించడం జరుగుతుంది. ఫలితంగా సంస్థలలో ప్రస్తుతమున్న కన్వీనరు కోటా సీట్లను కాపాడలేకపోవుట వలన ప్రస్తుతం ప్రభుత్వ కోటా క్రిందకు వచ్చే రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థుల అవకాశాలకు హాని కలుగుతుంది. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడానికిగాను, విద్యార్థులందరికి ప్రస్తుతమున్న అవకాశాలకు రక్షణ కల్పించేందుగాను 2016లోని 3వ చట్టమును ఇంకనూ సవరించవలసిన అవసరమున్నది.

అంతేకాకుండా, ప్రతిపాదిత సవరణలు ఈ చట్టము క్రింద గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయమును స్థాపించుట కొరకు విహితపరచిన ఆవశ్యకతలతో గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయ నిర్వచనమును విస్తరింపచేయుటకు కూడా ఉద్దేశించడమైనది.

పైన పేర్కొన్న ఉద్దేశాలను సాధించడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (2016లోని 3వ చట్టము)కు తగిన సవరణలు చేయుటకు ప్రభుత్వము నిర్ణయించినది మరియు రాష్ట్రపు మొదటి బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము సదరు తేదీ నుండి అమలులోనికి వచ్చినందున, సవరించబడిన చట్టపు అమలు తేదీ 2022 జనవరి 12గా ఉండవలెను.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

డా. ఆదిమూలపు సురేష్
విద్యాశాఖ మంత్రి

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.